**"ఏంటి** బావా ఇంత ఆలస్యం? నీకోసం నేను వసంతకాలం కోసం ఎదురుచూసే కోకిలమ్మలా అరగంట నుండి ఆత్రంగా వెయిట్ చేస్తున్నాను తెలుసా? అందుకేనేమో మా అమ్మ అంటుంటుంది మగాళ్లకి అలుసిస్తే అల్లాటప్పాగా చూస్తారు అని" బుంగమూతి పెట్టి మరీ అడిగింది లలిత.

"సారీ బంగారూ... నేను కూడా ఈ యువ రాణి కోసం రెక్కలు కట్టుకుని వాలిపోదామనే అనుకున్నాను. కానీ మా ఎడిటర్‌గారితో నా రాబోయే కథల గురించి మాట్లాడుతూ మరచి పోయి ఉండిపోయాను. అంతేరా... దాంతో ఇలా ఆలస్యమైపోయింది" అంటూ బుజ్జగించాడు.

# ముసలమ్మాయి

-వడ్లమన్నాటి గంగాధర్



'అబ్బో...రచయితవి కదా... ఎన్ని కథలైనా చెప్తావు. అలా అయినా కనీ సపక్షం ఒక ఫోన్ కాల్ అయినా, పోనీ హీనపక్షం ఓ మెసేజ్ అయినా చేయ వచ్చుగా'' అడిగింది గారంపోతూ.

"చెయ్యవచ్చునుకో.. కానీ మొబైల్ ఫోన్ ఉండాలిగా మరి'' నసిగాడు.


"సెల్‌ఫోన్ లేదా... సెల్‌ఫోన్ లేకపోవడం ఏమిటి బావా? ఎంతో ఇష్టపడి నేను నీకు గిఫ్ట్‌గా ఇచ్చిన డ్యూయల్ సిమ్ మొబైల్ ఉందిగా. కొంపదీసి దాన్ని ఎక్కడైనా మరచిపోయావా ఏంటి?'' అడిగింది లలిత మధు కళ్ల ల్లోకి ఆతృతగా చూస్తూ.

ఆ మాటలకు మధు కాస్త గుటకలు మింగుతూ "అది...మరీ నేను ఓ బస్టాఫ్ పక్కనున్న పాన్‌షాప్ దగ్గర బైక్ ఆపి సిగరెట్ తాగుతుండగా ఓ అమ్మా...'' తడబడిపోతూ "అదే... అదే ఓ ముసలమ్మ వచ్చి బాబూ నీ దగ్గర ఫోనుంటే ఇవ్వు. మా అబ్బాయి వస్తానని చెప్పి ఇప్పటికి రెండుగంట లయింది. కానీ ఇంతవరకూ రాలేదు. ఇక్కడ నన్ను వేచి చూడమన్నాడు అని చెప్పింది. పాపం ఆ ముసలావిడ అలా ఎండలో, అదీ చేతిలో బ్యాగుతో ఎదురుచూడడం చూసి జాలేసి ఆమె ఇచ్చిన నెంబర్‌కి నేనే డయల్ చేసి ఆమెకి నా సెల్‌ఫోన్ ఇచ్చేసి ఇటు తిరిగి సిగరెట్ కోసం ఇచ్చిన నోటుకి చిల్లర తీసుకుని లెక్కెట్టి తిరిగి చూసేసరికి ఆమె అక్కడ లేదు. ఎటు వెళ్లిపోయిందో తెలీదు. పక్కనున్న అతన్ని అడిగితే అప్పుడే ఆటో ఎక్కి వెళ్లిపోయిందన్నాడు. అది నాలుగు కూడళ్ల రోడ్డు. సరే మన అదృష్టం అలా ఉంది అని బాధపడి ఇలా వచ్చేసాను'' చెప్పాడు నిట్టూరుస్తూ.



## విమల అదృష్టం

కొంతమంది తారలకు హిట్లు లేకపోయినా అవకాశాలు అలా వస్తూనే వుంటాయి. అలాంటి వారిలో విమలా రామన్‌ని కూడా చేర్చవచ్చు. ఇప్పటి దాకా విమలకి తనదైన హిట్ సినిమా లేదు. ఇటీవల కన్నడంలో వచ్చిన 'ఆప్తరక్షక' ఒక్కటే విమలకి లభించిన మొదటి పెద్ద హిట్టుగా చెప్పాలి. తాజాగా ఆమెకి ఓ ఇంగ్లీషు సినిమా చాన్స్ కూడా లభించింది. 'డేమ్ 999' అనే సినిమాలో హీరోయిన్‌గా ఎంపికైందిట విమల. మొదట ఈ పాత్రకి శ్రియని అనుకున్నారట. కానీ చివరి నిమిషంలో ఆ అవకాశం విమలని వరించింది.




"అయినా అంత మామూలుగా బాధపడి ఇలా రావడానికి అదేమన్నా మామూలు మొబైలా? ఓ మరదలు ఎంతో ఇష్టపడి, మనసుపడి ఇచ్చిన కానుక. నీక్కాబోయే శ్రీమతి తియ్యటి జ్ఞాపకం'' కాస్త బాధగా చెప్పిం దామె.

"అది కాదురా బంగారూ... నేనది కావాలని చేసానా చెప్పు. ఏదో అలా జరగాలని ఉంది. జరిగింది అంతే. నువ్వింకా నాతో ఇలానే మాట్లాడుతూ, పోట్లాడుతూ ఉంటే మనం ఢిల్లీకి చేయించాల్సిన ట్రైన్ రిజర్వేషన్ కౌంటర్ మూసేస్తారు. అప్పుడు మన కుటుంబాలు కులుమనాలి చూడ్డానికి ఏ బస్సు మీదో, లారీ మీదో వెళ్లాలి మరి'' చెప్పాడు వస్తున్న నవ్వును ఆపు కుంటూ.

ఆ చిలిపి నవ్వు చూసిన లలితకి కూడా నవ్వాగక "సరే... అయిందేదో అయిపోయింది. ఈసారికి వదిలేస్తున్నాను పద'' అని ఓ క్షణం ఆగి దీర్ఘంగా మధు జేబువంక చూసింది.

ఏం అర్థంకాని మధు కాసింత ఆశ్చర్యంగా లలిత వంక చూస్తూ "పెళ్లాం జేబు చూస్తుంది అని అంటారు. మరదళ్లు కూడానా?'' అడిగాడు వెటకారంగా.

"అబ్బా...అదికాదు బావా. రచయితవి కదా అని నేను నీకు ఇచ్చిన మరో గిఫ్ట్...అదే గోల్డ్ నిబ్ ఇంక్ పెన్ నీ గుండెకి దగ్గరగా ఉంటూ నన్ను గుర్తు చేయాలి అంటూ చెప్పి మరీ ఇచ్చానుగా. అదైనా ఉందో లేదో అని ఓ లుక్కేసాను అంతే.''

"ఉందికదా. చూసావుకదా. ఇక పద'' అంటూ లలిత చేయి చనువుగా పట్టుకుని ముందుకు కదిలాడు.

రిజర్వేషన్ దొరికిన ఆనందంలో ఉన్న లలిత, మధు భుజం పట్టు కుంటూ "అసలు రిజర్వేషన్ దొరుకుతుందనుకోలేదు బావా. బాగానే దొరి కింది. అవునూ... ఆ రిజర్వేషన్ ఫారమ్‌లో ట్రైన్ నెంబర్ అదీ కరెక్టుగానే నింపావుగా. ట్రైన్ పేరుకి బదులు నీ రాబోయే కథ పేరు రాయలేదుగా'' అడిగిందామె కాస్త సందేహంగా.

"లేదు బంగారూ... నువ్విచ్చిన పెన్నుతో గన్‌షాట్‌గా కరెక్టుగానే రాసాను'' అంటూ జేబుమీద చెయ్యేసి నించున్న చోటే బిగుసుకుపో యాడు. అలా మరబొమ్మలా బిగుసుకుని దోమల చక్రంని గుర్తు చేసుకు న్నాడు (ఫ్లాష్‌బ్యాక్).

అప్పుడు మధు బిజీగా రైల్వే రిజర్వేషన్ అప్లికేషన్ నింపుతున్నాడు. ఉన్నట్టుండి రాస్తున్న అతని చెయ్యి ఆగిపోయింది. పక్కనుండి వస్తున్న సుమధుర పరిమళాన్ని ఆస్వాదించాడు.

అలా ఆస్వాదిస్తుండగా తేనెకన్నా తియ్యనైన, చక్కనైన, చిక్కనైన చిల కమ్మ పలుకులాంటి గొంతుతో "ఎక్స్‌క్యూస్‌మి... ఓసారి పెన్నిస్తారా?'' అని అడిగిందా గొంతు.

అంతే మరుక్షణం పెన్నుని ఆమె చేతికిచ్చి అలానే స్లోమోషన్‌లో నెమ్మ దిగా తలెత్తి ఆమెని చూసాడు.

'వావ్..అందమైన అమ్మాయి కాదు, అప్సరస...కాదు కాదు అప్సరస లకే అప్సరస' అని మైమరచిపోయి క్షణం తరువాత కళ్లు తెరిచి చూసాడు.

ఆమె అక్కడలేదు. కానీ చిత్రం... ఆమె తాలూకు పరిమళం మాత్రం ఇంకా తనతోనే ఉన్నట్లు అన్పించింద మధుకి.

'అరె... ఇంతలోనే ఆ మెరుపుతీగ ఎక్కడికి వెళ్లిందబ్బా...' అనుకుంటూ కొంచెం భారంగానే ఆ రిజర్వేషన్ కౌంటర్ నుండి బయటకు వచ్చాడు. అప్పటికే మధు బైక్ దగ్గర వెయిట్ చేస్తున్న లలిత ట్రైన్ రిజర్వేషన్ దొరికిం డని లలిత సంతో[illegible]ంది అలా జరిగింది గుర్తు చేసుకుని పెన్ను పోగొట్టినందుకుగాను కాసింత భయంగా, బెదురుగా లలిత వంక చూసాడు. అప్పటికే ఆమె అతని జేబు వంక చూసి అసలు విషయం గ్రహించడంతో గుటకలు మింగాడు మధు కాస్త బెదురుగా.

"ఏమైంది ఇవాళ నీకు? పొద్దున ఆ ఇంపోర్టెడ్ సెల్‌ఫోన్ పోగొట్టావు. ఇప్పుడు ఈ పెన్ను... నిజంగానే అవి పోయావా? లేకపోతే నామీద అయిష్టంతో కావాలనే వాటిని నువ్వే పోగొడుతున్నావా? ఒకవేళ నువ్వు ఇష్టపడ్డ వేరే అమ్మాయి ఎవరైనా ఉన్నారా? ఆమెని కాదనలేక, నన్ను కాదనలేక ఇలా గజనీలా మతిమరుపు తెచ్చుకున్నావా?" అని అడిగిందామె.

"చాల్లే సంబరం..చప్పరించడానికి పిప్పర్‌మెంట్ లేదు. కానీ లంచ్‌లోకి పెప్పర్ చల్లి చికెన్ కావాలన్నాడట. అలా ఉంది నువ్వు చెప్పింది. ఉన్న నిన్నే సర్దుకురాలేకపోతున్నాను. ఇక ఇంకో అమ్మాయి, ఆ అమ్మాయి మాయలో నిన్ను ఏమార్చడం... నీ ఊహ కథ చాలా బావుంది. నువ్వు కూడా నాకు పోటీగా కథలు రాసేయవచ్చు" అన్నాడు మధు తేలిగ్గా నవ్వేస్తూ.

"లేకపోతే ఏమిటి బావా? ఆ పెన్నుని ఇంతలో ఎక్కడ పోగొట్టావు?" అడిగిందామె స్వరంలో దిగులు, కళ్లలో నీళ్లతో.

"అదీ...మరీ.. ఓ ముసలావిడ పెన్ను కావాలని అడిగితే ఇచ్చాను. ఆనీ ఆవిడ మర్చిపోయిందో ఏమో... తీసుకుని వెళ్లిపోయింది...ప్చ్...ఛ ఛ" అన్నాడు చేతిని కాస్త అసహనంగా విదిలిస్తూ.

అతనిలో ఆ ఇబ్బంది, గిల్టీనెస్ గమనించిన లలిత కాస్త ఓదార్పుగా "పోనీలే బావా...ఇంకోటి కొనిస్తాలే. బాధపడకు. పద రిజర్వేషన్ దొరికిం దిగా. అది చాల్లే. పద పద మరి" అంటూ అతని చేయి పట్టుకుని లాగింది. కానీ మధు చలనం లేని బొమ్మలా ఒక్క అంగుళం కూడా కదల్లేదు.

"ఏంటి బావా రమ్మంటుంటే నువ్వు..." అంటూ వెనక్కు తిరిగింది. తిరిగి తిరగడంతోనే కళ్లు వత్తికాయల్లా పెద్దగా చేసి కొయ్యబొమ్మలా చూస్తుండిపోయింది. 'ఎవరో అమ్మాయి... చాలా బాగుంది. లంగా వోణీలో చాలా చూడ చక్కగా ఉంది"

"థాంక్స్ హేండ్సమ్. ఇందాక పరధ్యానంలో మీ పెన్ తిరిగి ఇవ్వడం మర్చిపోయాను. ఇదిగోండి..." అంటూ ఓ చిలిపినవ్వుతోపాటు ఓ కొంటె చూపు కూడా అతనిపై రువ్వి అక్కడ్నుంచి వెళ్లిపోయిందామె. ఆమె వెళ్లిపోవడంతో ఈ లోకంలోకి వచ్చిన మధు లలితను చూస్తూ-

"అది...మరీ... ఆ అమ్మాయి... ఆ ముసలావిడ మనవరాలనుకుంటాను" కవర్ చేయడానికి ప్రయత్నించాడు.

కానీ అప్పటికే ఆమె కళ్లు కాస్త ఎర్రబడ్డాయి. ఆ ఎర్రటి చూపుతో "అంటే పొద్దున కూడా నువ్వు సెల్‌ఫోన్ పోగొట్టుకుంది కూడా ఇలాంటి ముసలమ్మాయి దగ్గరేనన్నమాట"

"ఛ...ఛ...అదేంకాదు బంగారూ. నువ్వేమనుకుంటావో అని అలా చెప్పాను. కానీ పొద్దున మాత్రం నిజంగా ముసలమ్మే. ప్రామిస్" చెప్పాడు లలిత తలపై ఒట్టు వేయబోతూ.

కానీ లలిత కళ్లల్లో సందేహం మాత్రం ఇంకా సజీవంగానే ఉంది. ఇంతలో ఆమె సెల్‌ఫోన్ మోగడంతో లిఫ్ట్ చేసింది. అవతలి సంభాషణ విని "సరే.. అత్తయ్యా...చెప్తాను" అని ఫోన్ కట్ చేసి ఆటో పిలిచిందామె.

ఏం అర్థంకాని మధు "నన్ను నిజంగానే నమ్మడంలేదా?" అని అడిగాడు.


"ఈ ఫోన్‌కాల్ రాకపోయి ఉంటే నమ్మేదాన్ని"

"అంటే? ఇంతకీ ఆ ఫోన్ కాలేంటో!"

"ఏమీలేదు. పొద్దున్న నువ్వా ముసలమ్మ దగ్గర మర్చిపోయిన సెల్‌ఫోన్‌ని మీ ఆఫీసులో పని చేసే లిల్లీ తీసుకువచ్చి మీ ఇంట్లో ఇప్పుడు ఇచ్చి వెళ్లిందనీ, నిన్ను ఫోన్ కోసం కంగారుపడవద్దని మీ అమ్మగారు చెప్పారు అంతే..." అని కోపంగా చూస్తూ ఆటో ఎక్కి వెళ్లిపోయిందామె.

ఆమె వెళ్లిపోవడంతో మధు నెత్తిన చేయి పెట్టుకుని 'అయిపోయాన్రా దేవుడో...' అనుకున్నాడు. కారణం ఇదేకాక ఇందాక కావాల్సిన డబ్బు మాత్రమే తీసుకుని ఆ ట్రైన్ రిజర్వేషన్ కౌంటర్ రద్దీలో పోయినా పోతాయని తన పర్సు, బండి తాళాలూ లలితకే ఇచ్చాడు మరి.

★



## టూరిస్టులు నేర్పిన పాఠం

ఇటీవల పూరీ బీచ్‌కి వచ్చిన 20మంది రష్యన్ టూరిస్టులు అక్కడ పేరుకుపోయిన చెత్తను చూసి భరించలేక తమ ఖర్చుతో గంపల్ని కొని నాలుగుగంటలసేపు చెమటోడ్చి ఆ చెత్తనంతా ఎత్తి ఊరికి దూరంగా పారవేసి వచ్చారుట. సముద్రతీరంలోని ఆయుర్వేదా స్పా సెంటర్‌వారు ఈ క్లీనింగ్ పనిలో టూరిస్టులకి సహాయం చేసారుట. బీచ్‌ని అధ్వాన్నంగా ఉంచినందుకు స్థానిక అధికారుల్ని ఎద్దేవా చేయాలని తాము ఆ క్లీనింగ్ పని చేయలేదని, కనీసం ఇకనుంచైనా వేలాదిమంది సందర్శించే స్థలాన్ని శుభ్రంగా ఉంచటానికి మున్సిపల్ అధికారులు శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నట్లు మీడియా ప్రముఖులతో చెప్పి వెళ్లారు.

-తటవర్తి

